
K.N.MURTHY
లక..లక..లక
కె.ఎన్.మూర్తి
హర్రర్ కథలు
HORROR STORIES

# ఇండెక్స్


రజియా .. 09

అవే కళ్ళు .. 14

ఆమె ఎవరు ? .. 18

బూచి .. 23

సత్య ...సరోజ ....శేషు .. 28

ఆత్మఘోష .. 34

రజనీ .. 40

ఇంద్రముఖి .. 45

జైశా కరేగా .. 51

ఆట పట్టించిన దెయ్యం .. 55

గాడిదకు కోపమొస్తే .. 59

ఒక కథ .... మూడు ముగింపులు .. 62

దెయ్యాల గోల .. 63

ఇందువదన .. 66

బుల్లెట్ .. 68

అసహనం .. 70

కీరప్పన్ .. 72

దెయ్యం ప్రేమ .. 74

ఎన్‌కౌంటర్ .. 76

ఓమ్మో .. 78

ఉరి .. 80

చిత్రం .. 82

ప్రశ్న .. 83

పెళ్లి .. 84

లవ్ స్టోరీ .. 86

రాఖీ .. 87

ప్రశ్న .. 88

యాదృచ్ఛికం .. 90

# రజియా

అసురసంధ్య వేళ.

అది బీదర్ కోట.

విశాల ప్రదేశంలో కోటను రెండు భాగాలుగా నిర్మించారు.

ముందువైపు కొత్త కోట.

దాని వెనుక దూరంగా పాతకోట.

చరిత్రకు సాక్ష్యాలుగా కోట లోపల రకరకాల కట్టడాలు.

కోట గోడను ఆనుకొని చుట్టూతా శిధిల భవనాలు.

మొండిగోడలు, కూలిన భవనపు శకలాలు ... చెల్లా చెదురుగా పడిఉన్నాయి.

కోటను చూసేందుకు అక్కడికి వెళ్ళిన మేము ఆ ప్రాంతమంతా కలియతిరిగాము. తిరిగి తిరిగి కాళ్ళు నొప్పులు మొదలవడంతో చెరసాలపై గట్టు దగ్గర కూర్చున్నాం.

అరుణ్ కోట తాలూకు విశేషాలు వివరిస్తూ "ఇక్కడ దెయ్యాలు కూడా ఉన్నాయట" అన్నాడు.

'నిజంగా?' అన్నాడు ఆనంద్ ఆశ్చర్యబోతూ.

నేనేమీ మాట్లాడలేదు. నాకు దెయ్యాలంటే మహా భయం.

"మనం కూర్చున్న చెరసాల గట్టుపై ఒట్టు" అన్నాడు అరుణ్.

'చెప్పు ..చెప్పు' అన్నాడు ఆనంద్ ఆసక్తిగా.

"రాజులు చెరబట్టిన ఎందరో స్త్రీలు ఇక్కడే ఉరేసుకుని చనిపోయారట. పాపం వారికి అంతిమ సంస్కారాలు కూడా సవ్యంగా జరగలేదట. రాత్రిళ్ళు వాళ్ళు ఇక్కడే తిరుగుతుంటారట" నిట్టూరుస్తూ అరుణ్ చెబుతున్నాడు.

సరిగ్గా అదే సమయంలో నా భుజంపై ఎవరో చేయి వేసి తాకిన అనుభూతి కలిగింది.

వెనుదిరిగి చూస్తే ఎవరూ లేరు.

ఎందుకో భయమేసింది.

# అవే కళ్లు

కరెంట్ పోవడంతో ఫ్యాన్ ఆగిపోయింది. దూరంగా ఎక్కడో పిడుగు పడిన శబ్దం.

ఆ శబ్దానికి మంచి నిద్రలో ఉన్న లీల ఉలిక్కిపడి లేచింది.

కిటికీ తలుపులు వేయకపోవడంతో అవి గాలికి టకటకమని కొట్టుకుంటున్నాయి.

ఇల్లంతా చిమ్మ చీకటిగా ఉంది. కళ్ళు పొడుచుకున్నా ఏమీ కనిపించడం లేదు.

'ఇప్పుడేంటో ఈ గాలి వాన' విసుక్కుంటూ లేచి కూర్చుంది లీల. చీకటంటే తనకు చచ్చేంత భయం.

చిన్నప్పటి నుంచీ అంతే. రఘు కరెంట్ పోతే తనను ఆటపట్టించేవాడు. భయపెట్టేవాడు.

తను కేకలు పెట్టేది. రఘు తను భయపడటం చూసి పగలబడి నవ్వేవాడు.

వర్షం జోరు పెరిగినట్టుంది.మళ్ళీ ఉరుములు మెరుపులు.

అంతలో వీపును ఎవరో చేత్తో తాకిన ఫీలింగ్ ... మరో క్షణం గడిచేక వీపుమీద చేత్తో నిమురుతున్నట్టు అనిపించింది.

లీలకు భయమేసింది. అలా వీపు నిమిరే అలవాటు రఘుకుంది. అదే స్పర్శ ...అదే ఫీలింగ్.

కానీ అది అసాధ్యం. రఘు చనిపోయి నెలరోజులవుతోంది.

మరెవరు? ఇంట్లో తనొక్కతే ఉంది.

రాజు వస్తానని చెప్పి రాలేదు. ఒకసారి వెనక్కి తిరిగి చూసింది. చీకటి కావడంతో ఏమి కనబడటం లేదు.

అవునూ, సెల్‌లో టార్చ్ ఉండాలి కదా ... ఆ విషయం గుర్తుకొచ్చి తలగడ కింద వెతికేందుకు చేయి దూర్చింది.

# సత్య .. సరోజ .. శేషు

## సత్య

రాత్రి వేళ .... ఇంట్లో నేనొక్క దాన్నే ఉన్నా.

కిటికీలో నుంచి తెరలు తెరలుగా గాలి వీస్తోంది. ఆ గాలిలోనుంచి ఎవరిదో విషాదగానం వినిపిస్తోంది. నా పరిస్థితికి తగినట్టే ఉంది ఆ పాట కూడా. సాయంకాలం జరిగిన సంఘటనే పదేపదే గుర్తుకొస్తోంది. భయమేస్తుంది. బాధ కలుగుతోంది.

తండ్రిలా కాపాడాల్సిన వాడే కాటేయడానికి పూనుకున్నాడంటే అంతకంటే ఘోరం ఏముంటుంది.కాలేజీకి శెలవు కావడం తో ఇంట్లోనే ఉన్నాను. ఉదయాన్నే అమ్మ తమ్ముడు పెళ్ళికని పక్క ఊరు వెళ్లారు. తలనొప్పిగా ఉంటే కళ్ళు మూసుకుని పడుకున్నా. నిద్ర పట్టేసింది.

అంతలోనే ఎవరో బుగ్గపై ముద్దు పెట్టుకున్నట్టు, గుండెలపై చేయి వేసి తడుముతున్నట్టు అనిపించి గబాలున కళ్ళు తెరిచా. ఎదురుగా వికృతంగా నవ్వుతూ అతను. పిచ్చ కోపమొచ్చి బలంగా ఒక్క తోపు తోసా. అంతే... అతను వెళ్లి బల్లిలా గోడకు కరుచుకున్నాడు. క్షణంలో జరిగిపోయింది ఆ సంఘటన. లేకుంటే ఇంకేమి జరిగేదో?

విసురుగా లేచి హాల్లోకి వచ్చి సోఫాలో కూర్చున్నా. అతగాడు ఏమి మాట్లాడకుండా బయటి కెళ్ళిపోయాడు. తలుపు గడియ పెట్టి వచ్చా. అతగాడు మళ్ళీ వస్తే ఏం చేస్తానో ఏమో ?జరిగిన ఘటన పదేపదే కళ్ళముందు కదులుతోంది.

ఒక్కసారిగా ఎందుకో ఏడుపు తన్నుకొచ్చింది. కాసేపు ఏడిచాను. నాన్న పోయిన తర్వాత తమకు అండగా తనకు తోడుగా ఉంటాడని భావించి అమ్మ అతగాడిని జీవితంలోకి ఆహ్వానించింది. కానీ అందుకు భిన్నంగా జరుగుతోంది. మారుతండ్రిగా కూతురి అచ్చట

# ఇంద్రముఖి

ఆ రోజు అమావాస్య .. ఆదివారం.

ఉదయం నుంచి ఒకటే వర్షం. సాయంకాలం అయినా తగ్గుముఖం పట్టలేదు. ఎటూ కదలడానికి వీల్లేకపోవడంతో కనకారావు ఇంట్లోనే ఉన్నాడు.

భార్య, కూతురు పుట్టింటి కెళ్ళడం తో ఏమి తోచక మధ్యాహ్నం ఒక క్వార్టర్ లాగించి నిద్ర పోయాడు. సాయంకాలం నిద్ర లేచి టీ తాగేక టీవీ ఆన్ చేసాడు. చంద్రముఖి సినిమా వస్తోంది. చానల్ మార్చాడు. అందులో కూడా ఏదో దెయ్యం సినిమానే వస్తోంది..

'అందరూ దెయ్యం సినిమాలే వేస్తున్నారేంటి' విసుక్కుంటూ టీవీ చానల్స్ మారుస్తున్నాడు.

కనకారావుకి  అలాంటి సినిమాలు ఎందుకో నచ్చవు. అలాగని భయమని ఒప్పుకోడు. ధైర్యవంతుడిలా నటిస్తాడు కానీ తాను పిరికి వాడని ససేమిరా అంగీకరించడు.  అయితే మందు పడితే మటుకు ధైర్యం కట్టలు తెంచుకుని ప్రవహిస్తుంది. ఆ తర్వాత దేనికైనా రెడీ అంటాడు.

కనకారావు చానల్స్ మారుస్తుండగానే  సుబ్బారావు వచ్చాడు. ఇతగాడికికి అతగాడు కాలేజీ రోజులనుంచి జిగ్రీ దోస్త్.

'ఏంట్రా ఇంత లేటు??' అడిగాడు కనకారావు.

"మా పక్కింటి అమ్మాయికి దెయ్యం పట్టిందట్రా  ... ఆ పిల్ల మొగుడు వస్తే మాట్లాడి పంపించేసరికి లేటయింది" సుబ్బారావు చెప్పాడు.

"ఈ దెయ్యాల గోలేంటిరా బాబూ ...ముందు మందు సంగతి చూడు"

'ఆ పని మీదే  ఉన్నాలేవోయ్ ..' అంటూ వెళ్లి గ్లాసులు కడుక్కొచ్చి టీపాయ్ మీద పెట్టాడు.

కనకారావు  ఫ్రిజ్‌లో నుంచి మందు బాటిల్ తీసుకొచ్చి రెండు గ్లాసుల్లో పోసాడు.

'చీర్స్' అంటూ మొదలెట్టారు. కాసేపు పిచ్చాపాటీ మాట్లాడుకున్నారు.

# ఆట పట్టించిన దయ్యం

మా మేనత్త గారింటికి బయలుదేరాను.

అప్పటికే బాగా చీకటి పడింది. బస్సు దిగి వేగంగా నడవడం మొదలు పెట్టాను.రోడ్డు దగ్గర నుంచి 5 మైళ్ళ దూరంలో ఉంటుంది ఆ వూరు.

కొంచెం స్పీడ్ పెంచాను...తొందరగా ఇంటికి చేరదామని. ఆ దారిలో దయ్యాలుంటాయని ఎప్పుడో మా అత్త చెప్పినట్టు గుర్తు. ఎవరో ఒకరు తోడుంటే మంచిది కదా అనుకున్నాను మనసులో.

చీకటంటే నాక్కూడా భయమే. ఇంకొంచెం వేగం పెంచాను.

ఇంతలో ఎవరో వెనుక నుంచి పిలిచినట్టు అనిపించింది.

వెనక్కి చూస్తే ఎవరు కనపడలేదు. ఈ లోగా సన్నటి చినుకులు మొదలైనాయి.

మళ్ళీ ఎవరో పిలిచారు 'ఎవరది' అంటూ .. అది మగ గొంతే.

వెనక్కి తిరిగాను ... మనిషి కనపడలేదు ... కానీ ఆ పిలుపు మరో మారు వినబడింది.

ఒక్క క్షణం ఆగాను. సిగరెట్ వెలిగించాను. పిలిచిన ఆ మనిషి కనపడలేదు.

కొంపదీసి దెయ్యం కాదు కదా ... కొంచెం భయం వేసింది. పిలుపు దగ్గర నుంచే వినబడుతుంది కానీ మనిషి కనబడక పోవడం ఏమిటి? సిగరెట్ పడేసి మళ్ళీ వేగం పెంచాను.

అమావాస్య రోజులు కావడంతో చీకటి చిక్కగా ఉంది. దానికి తోడు గాలి హోరు.

వాన తుంపర ఆగింది కానీ గాలి ఆగడం లేదు.

ఇంతలో వెనుక నుంచి సైకిల్ బెల్ వినబడి ఆగాను. క్షణంలో నా పక్కనే సైకిల్ వచ్చి ఆగింది.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Laka+Laka+Laka**

* * *